సూర్యోదయ వార్త

తెలుగు దినపత్రిక

ప్రతి అక్షరం ప్రజల కోసం...

తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి: 2 | సంచిక : 27 | ఆదివారం18.10. 2026 | పేజీలు :4 | వెల: 2

అభిజీత్ దీప్కేకు బెయిల్

- పీస్ బాండ్‌పై సంతకం చేసిన తర్వాత విడుదల
- కొన్ని నిబంధనలతో కూడిన బెయిల్ మంజూరు

2



జాగ్రత్తగా వినండి.. బంగ్లాదేశ్ కాదు భారత్

- ప్రతిపక్షాలకు కేంద్ర మంత్రి కిరెన్ రిజిజు వార్నింగ్
- పాలన మార్పు కోసం పిలుపునిస్తున్న వారిని ఉద్దేశించి ఎక్స్‌లో పోస్ట్

2



చిన్నారులకు అశ్లీల కంటెంట్‌పై నిషేధం

ఆ ప్లాట్‌ఫార్మ్స్‌పై చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశం

నిబంధనలు ఉల్లంఘించే వారి కోసం భారీగా జరిమానాలు

కేంద్ర ప్రభుత్వానికి సుప్రీం కోర్టు సూచనలు

హైదరాబాద్ సూర్యోదయ వార్త

పిల్లలకు హాని కలిగించే లైంగిక దోపిడీ కంటెంట్‌ను ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచే సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లపై సుప్రీం కోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇలాంటి కంటెంట్‌ను పేవాల్ లేదా సబ్‌స్క్రిప్షన్ ద్వారా ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా అందించడం, అప్లోడ్ చేయడం, ప్రచారం చేయడం, ప్రసారం చేయడం జరగకుండా ప్రతి మధ్యవర్తిత్వ సంస్థ (ఇంటర్మీడియరీస్) చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. జస్టిస్ జేబీ పార్థివాలా, జస్టిస్ కె. వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం అక్టోబర్ 15న ఈ ఆదేశాలు జారీ చేసింది. పిల్లల లైంగిక దోపిడీ, వేధింపులకు సంబంధించిన కంటెంట్‌ను చైల్డ్ సెక్సువల్ ఎక్స్‌ప్లాయిటేషన్ అండ్ అబ్యూస్ మెటీరియల్‌గా పేర్కొంటూ, దానిని అరికట్టడంలో ప్లాట్‌ఫామ్‌లు, నియంత్రణ సంస్థలు తగిన చర్యలు తీసుకోవట్లేదని వ్యాఖ్యానించింది.

2024లోనే సుప్రీం కోర్టు ఈ అంశంపై ఆదేశాలు ఇచ్చినప్పటికీ, సోషల్ మీడియా సంస్థలు వాటిని సరిగా అమలు చేయడం లేదని ధర్మాసనం చీవాట్లు పెట్టింది. రెండేళ్లు దాటినా చెప్పుకోదగ్గ పురోగతి ఏం కనిపించడం లేదని, ఇటీవలి కాలంలో వచ్చిన వార్తలు పిల్లల భద్రతపై మరింత ఆందోళన కలిగిస్తున్నాయని తెలిపింది. ప్రత్యేకించి ఈ హానికర కంటెంట్‌కు నేరుగా లింక్స్ ఇవ్వకపోయినా, సోషల్ మీడియా అల్గారిథంల ద్వారా పరోక్షంగా వాటిని ప్రచారం చేసి చట్టం నియంత్రణ తప్పించుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని కోర్టు గుర్తుచేసింది. పిల్లల్ని రక్షించేందుకు రూపొందించిన POCSO (పోక్సో) చట్టంలోని సెక్షన్లు 15, IT చట్టంలోని సెక్షన్ 67బీ వంటి నిబంధనల అమలును తప్పించుకునే విధంగా ఇలాంటి కంటెంట్‌ను ప్రోత్సహించకూడదని స్పష్టం చేసింది.

ఉల్లంఘిస్తే భారీ జరిమానా, అక్రమ ఆదాయం స్వాధీనం

ఇక సోషల్ మీడియా మధ్యవర్తులు సమాచార సాంకేతిక చట్టం నిబంధనల్ని ఉల్లంఘిస్తే భారీగా జరిమానాలు విధించే వ్యవస్థను రూపొందించే అంశాల్ని పరిశీలించాలని కేంద్ర ప్రభుత్వానికి అత్యున్నత న్యాయస్థానం సూచించింది. పెనాల్టీ మొత్తాన్ని నిర్ణయించేటప్పుడు ఉల్లంఘన తీవ్రత, ఎంత కాలం కొనసాగింది, ఎన్ని సార్లు రిపీట్ అయింది, వార్షిక టర్నోవర్ వంటి అంశాల్ని పరిగణనలోకి తీసుకోవాలని స్పష్టం చేసింది. పేవాల్ లేదా ఇతర సబ్‌స్క్రిప్షన్ల ద్వారా నిషేధిత కంటెంట్‌ను నేరుగా లేదా పరోక్షంగా హోస్ట్ చేయడం, అప్లోడ్ చేయడం, ప్రచారం, ప్రసారం చేస్తే, ఆ కంటెంట్ ద్వారా సంబంధిత ప్లాట్‌ఫామ్ సంపాదించిన ఆదాయాన్ని తిరిగి స్వాధీనం చేసుకునే విధానం ఉండాలని కూడా ఆదేశించింది.

అక్రమ/నకిలీ కంటెంట్‌ను వేగంగా గుర్తించి తొలగించడానికి సాంకేతిక వ్యవస్థల్ని

- మిగతా 2 లో..

తెలంగాణలోని 315 మండలాల్లో కరువు ఛాయలు



వర్షాభావ పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావంతో తెలంగాణలోని 315 మండలాల్లో కరువు తరహా పరిస్థితులు నెలకొంటున్నాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఈ పరిస్థితులను ఎదుర్కొనేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఆర్థిక సహాయం అందించాలని కోరారు. శనివారం కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి నిర్వహించిన 'ఖేత్ బచావో అభియాన్' వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న తుమ్మల.. కరువు నివారణ, రైతులకు ఆర్థిక భరోసా, పంటల కొనుగోలుపై పలు సూచనలు చేశారు. తెలంగాణలో అక్టోబర్ 22 నుంచి నవంబర్ 30 వరకు 'ఖేత్ బచావో అభియాన్' కార్యక్రమాన్ని వ్యవసాయ సంస్థలు, విశ్వవిద్యాలయాల సిబ్బంది సహకారంతో గ్రామాల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు.పంటల పరిస్థితిని అంచనా వేయడం, అందుబాటులో ఉన్న నీటిని సంరక్షించడం, పంటలు కోతకు వచ్చే వరకు అవసరమైన సాగునీరు, విద్యుత్ సరఫరా అందించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వివరించారు. ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని సూక్ష్మ సేద్యానికి, మధ్యంతర పంటల సాగుకు అవసరమైన విత్తనాల కోసం కేంద్రం ప్రత్యేక అదనపు బడ్జెట్ కేటాయించాలని కోరారు. మొక్కజొన్న, జొన్న, పప్పుధాన్యాలు, నూనెగింజలు సహా అన్ని ప్రధాన పంటలను కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ)పై 100 శాతం కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ధరల మద్దతు పథకం (పీఎస్ఎస్) కింద ప్రస్తుతం ఉన్న 25 శాతం కొనుగోలు పరిమితిని తొలగించాలని సూచించారు.యూరియాపై అధిక సబ్సిడీ కారణంగా దాని వినియోగం పెరిగి నేల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతోందని మంత్రి పేర్కొన్నారు. రైతులపై అదనపు భారం పడకుండా ఎరువుల ధరలు, సబ్సిడీలను హేతుబద్ధీకరించి సమతుల్య వినియోగాన్ని ప్రోత్సహించాలని కోరారు. కరువు పరిస్థితుల్లో వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పించేందుకు వీబీ-జీ రామ్ జీ పథకం కింద నిధులు పెంచాలని, ఫామ్ పాండ్ల నిర్మాణం, నీటి సంరక్షణ, భూమి అభివృద్ధి పనులకు ప్రాధాన్యం ఇవ్వాలని తుమ్మల సూచించారు.

మద్దతు ఇవ్వండి..!!

- ప్రొఫెసర్ కోదండరాంను కోరిన మహేష్ కుమార్ గౌడ్
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చ



హైదరాబాద్ సూర్యోదయ వార్త

తెలంగాణ జనసమితి (టీజేఎస్) కార్యాలయంలో టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ టీజేఎస్ నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, టీజేఎస్ పార్టీల మధ్య ఉన్న రాజకీయ భాగస్వామ్యం, పరస్పర సహకారం, రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో టీజేఎస్ భాగస్వామ్యంతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి టీజేఎస్ వివిధ సందర్భాల్లో అందిస్తున్న మద్దతు, సహకారం రాజకీయంగా ప్రాధాన్యత కలిగి ఉన్నాయని తెలిపారు.

రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ టీజేఎస్ ప్రధాన భూమిక పోషించాలని, కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతు అందించాలని టీజేఎస్ నాయకులను కోరినట్లు వెల్లడించారు. ఎన్నికలతో పాటు ఇతర రాజకీయ సందర్భాల్లోనూ టీజేఎస్ కాంగ్రెస్‌కు సహకరిస్తూ వస్తోందని పేర్కొన్నారు. ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం మేరకు ప్రొఫెసర్ కోదండరామ్‌కు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించినట్లు మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. కాంగ్రెస్, టీజేఎస్ పార్టీల మధ్య సమన్వయం, పరస్పర సహకారం కొనసాగాలని, రానున్న ఎన్నికల్లోనూ కలిసి పనిచేయాలని ఈ సమావేశంలో చర్చించినట్లు పేర్కొన్నారు.

గోదావరి-కావేరీ లింకుతో తెలంగాణకు జలద్రోహం

- రేవంత్ మౌనం వీడాలి.. తెలంగాణ నీటి హక్కులను కాపాడాలి
- చంద్రబాబు ప్రతిపాదనలపై హరీశ్‌రావు ధ్వజం



రేవంత్ ఈఎంఐ ముఖ్యమంత్రి

- అధిష్టానానికి ముడుపులు చెల్లించకుంటే పదవి పోతుందనే సింగరేణి ద్వారా స్కామ్
- కమీషన్లు కొట్టేందుకే ఆస్ట్రేలియా బొగ్గు కొనుగోలుపై ముఖ్యమంత్రి ఆసక్తి
- నర్సంపేట నియోజకవర్గ నేతలతో సమావేశంలో కేటీఆర్ ధ్వజం
- గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నద్ధతపై ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలతో భేటీ



హైదరాబాద్ సూర్యోదయ వార్త

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఒక ఈఎంఐ ముఖ్యమంత్రి అని.. కాంగ్రెస్ అధిష్టానానికి కిస్తీలు కట్టకుపోతే సీఎం పదవి పోతుందనే భయం ఆయనకు పట్టుకుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారక రామారావు ఎద్దేవా చేశారు. కిస్తీలు చెల్లించేందుకే విదేశీ బొగ్గు కొనుగోలులో వచ్చే కమీషన్ల ద్వారా నిధులు సమకూర్చే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో జరిగిన నర్సంపేట అసెంబ్లీ నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు.

కాంగ్రెస్ అధిష్టానానికి చెల్లించాల్సిన ఈఎంఐలు వసూలు చేసేందుకే రాష్ట్రంలో ఏఐసీసీ వ్యవహారాల ఇన్‌చార్జి రికవరీ ఏజెంట్‌లా పనిచేస్తున్నారని దుయ్యబట్టారు. సింగరేణిని అడ్డుపెట్టుకొని సీఎం, మంత్రులు టెండర్లు, కమీషన్ల లెక్కలు వేసుకుంటున్నారని ఆరోపించారు. సింగరేణిలో కుంభకోణాలు, ప్రతిపాదిత విదేశీ బొగ్గు కొనుగోలు వ్యవహారంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. సింగరేణిలో సౌర విద్యుత్ స్కామ్‌ను కూడా బయట పెడతామన్నారు.

ఎల్‌నినోపై సరైన సమయంలో స్పందించకుండా సుమారు వెయ్యి టీఎంసీల గోదావరి జలాలను సముద్రంలోకి వదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఇప్పుడు ఏమీ చేయలేమంటూ చేతులెత్తేస్తోందని కేటీఆర్ మండిపడ్డారు. మేడిగడ్డ బరాజ్ వద్ద కన్నెపల్లి నుంచి దిగువకు వృథాగా వెళ్తున్న నీటిని ఎత్తిపోసేందుకు చర్యలు తీసుకోకుండా ఇప్పుడు పంటలు ఎండుతూ సాగునీరు, తాగునీటి కొరత తీవ్రమవుతుండటంతో ఎల్‌నినో పేరిట సీఎం బాధ్యతల నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. నర్సంపేట నియోజకవర్గాన్ని అధికారంలోకి వచ్చాక దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తామని కేటీఆర్ హామీ ఇచ్చారు.

రాష్ట్రంలోని గ్రాడ్యుయేట్లు, విద్యావంతులు, నిరుద్యోగులు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని.. రానున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆ పార్టీకి బుద్ధి చెప్పడం ఖాయమని కేటీఆర్ వ్యాఖ్యానించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నద్ధతపై శుక్రవారం తెలంగాణ భవన్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులతో కేటీఆర్ సమీక్ష నిర్వహించారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. ఓటరు నమోదు కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు బాధ్యతగా తీసుకోవాలని కేటీఆర్ సూచించారు.

రాహుల్‌గాంధీవి దింపుడు కల్లం ఆశలే

- 10 నెలల్లో మోదీ ప్రభుత్వాన్ని కూలుస్తానన్న రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఎద్దేవా
- సీఎం, డిప్యూటీ సీఎం కోరినట్లుగా రాష్ట్రానికి విద్యుత్ కొరత రాకుండా బొగ్గు కేటాయిస్తామని హామీ



హైదరాబాద్: శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్‌లలో అలజడి సృష్టించి ప్రభుత్వాన్ని కూలి?చనట్లుగానే భారత్‌లోనూ ఎన్డీయే ప్రభుత్వాన్ని కూల్చేస్తామని రాహుల్ గాంధీ దింపుడు కల్లం ఆశలు పెట్టుకున్నారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. 10 నెలల్లో మోదీ ప్రభుత్వాన్ని కూల్చే బాధ్యత తనదని రాహుల్ గాంధీ అంటున్నారని ఆరోపించారు. కొన్ని సమస్యలు వచ్చినప్పుడు ప్రతిపక్షాల డిమాండ్లను పరిష్కరించేందుకు కేంద్రం కృషి చేసిందని.. అంతమాత్రాన తమ ప్రభుత్వం భయపడినట్లు కాదని ఆయన స్పష్టం చేశారు. 2029 వరకు ప్రధానిగా మోదీ ఉండాలని ప్రజలు తీర్పునిచ్చారని.. రాహుల్ గాందీకి దమ్ము, ధైర్యం ఉంటే ప్రజాదరణతో ఎన్నికైన మోదీ ప్రభుత్వాన్ని పడగొట్టి చూపాలని సవాల్ విసిరారు. శుక్రవారం బీజేపీ కార్యాలయంలో కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి ఇంత బాధ్యతారాహిత్యమైన, బలహీనమైన నకిలీ ప్రతిపక్ష నేతను దేశం ఎన్నడూ చూడలేదని దుయ్యబట్టారు. రాజ్యాంగబద్ధ సంస్థలను నిర?వ్యం చేసేందుకు, ఎన్నికల కమిషన్‌పై బురదజల్లేందుకు రాహుల్ గాంధీ నిరంతరం ప్రయతి?నస్తున్నారని మండిపడ్డారు. రాజకీయ పార?టలు, ప్రభుత్వాలు రావచ్చు.. పోవచ్చుగానీ వ్యవస్థలను నాశనం చేయకూడదన్న ఇంగితం రాహుల్‌కు లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను బెదిరిస్తూ రాహుల్ గాంధీ దాదాగిరి



దాండియా వేడుకల్లో విషాదం

- లైటింగ్ ట్రస్సర్లు కూలి విద్యార్థిని మృతి
- మరో విద్యార్థిని పరిస్థితి విషమం
- 20 మంది విద్యార్థులకు తీవ్ర గాయాలు
- ఎంపీఎస్ఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో ఘటన

తెలుగు దినపత్రిక
సూర్యోదయ వార్త
ప్రతి అక్షరం ప్రజల కోసం...

లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు...



మంగపేట. ములుగు జిల్లా. అక్టోబర్ 17(సూర్యోదయ వార్త)

తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ఆదేశానుసారం,జిల్లా పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచన తో శనివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన చెక్కులను మండల పార్టీ అధ్యక్షులు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు లబ్ధిదారులకు అందజేశారు...ఈ సందర్భంగా ముగ్గురు లబ్ధిదారులకు మొత్తం రూ.2,40,000 విలువైన చెక్కులను పంపిణీ చేశారు.- చెక్కుల వివరాలు: కుంట శంకర్ -- రూ.1,00,000. జాడి నర్సింహారావు -- రూ.60,000. అచ్చే రాంబాబు -- రూ.80,000..ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ,అనారోగ్యంతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థికంగా కొంత ఊరటనిస్తుందని అన్నారు.వైద్య ఖర్చుల భారాన్ని తగ్గించడంలో ఈ సహాయం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.అవసరమైన సమయంలో పేద ప్రజలకు అండగా నిలిచి,వారికి సహాయం అందించడం ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు అయ్యోరి యానయ్య,జిల్లా కార్యవర్గ సభ్యులు పాయం అనిత,శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన చైర్మన్ యర్రంగారి సురేష్, జిల్లా నాయకులు మాసిరెడ్డి వెంకటరెడ్డి,వెంగల బుచ్చిరెడ్డి మండవ రామకృష్ణ, మైబూబుఖాన్, ఎస్టి సెల్ మండల అధ్యక్షులు చాద మల్లయ్య,మైనారిటీ సెల్ అధ్యక్షులు హిదయతుల్ల,మండల నాయకులు ఎస్కే హుస్సేన్,చప్పిడి వెంకటేశ్వర్లు,కొమురం లక్ష్మీపతి,అన్నాల నరసింహారావు,జబ్బ అశోక్,పాయం గణేశ్,అకుతోట వెంకన్న,శ్రీపాది వెంకటేశ్వర్లు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు

పేరూరు ఎస్సై రేఖ అశోక్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ శ్రేణులు

పట్టు శాలువాతో ఘనంగా సన్మానం..



వాజేడు, అక్టోబర్ 17 (సూర్యోదయ వార్త):

ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని పేరూరు పోలీస్ స్టేషన్‌లో నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన రేఖ అశోక్‌ను వాజేడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాకర్లపూడి విక్రాంత్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్సై రేఖ అశోక్‌కు శుభాకాంక్షలు తెలియజేసి, శాలువాతో సత్కరించారు. అనంతరం మిఠాయిలు తినిపించి తమ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టేకులగూడెం సర్పంచ్ బాలకృష్ణ, కృష్ణాపురం సర్పంచ్ విజయ్, ధర్మారం సర్పంచ్ కాక సుమతి, అయ్యవారిపేట ఉపసర్పంచ్ కాలేశ్వరపు సర్వేశ్వరరావుతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు తల్లడి ఆదినారాయణ, దాట్ల వాసుబాబు, ఎస్కే కాజావలి, ఎస్కే షబీర్, బొల్లె వెంకన్న, గొడ్డే సాయిబాబు, తల్లడి శ్రీకాంత్, తోరెమ్ బాబు, ఆత్మకూరి ప్రవీణ్, కృష్ణమూర్తి, నల్లగాని రమేష్, తునూరు చంటి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ మహాలక్ష్మి దేవిగా దుర్గామాత...

దుర్గమ్మకు కరెన్సీ తో అలంకరణ..



మంగపేట. ములుగు జిల్లా. అక్టోబర్ 17(సూర్యోదయ వార్త.)

దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏడవ రోజు అయిన శనివారం ములుగు జిల్లా మంగపేట మండలం లోని బోర్ నర్సాపూర్ గ్రామ సమీపంలో గౌరారం వాగు ఒడ్డున స్వయంభుగా వెలసి ఉన్న శ్రీ కనకదుర్గమ్మ తల్లి ఆలయంలో మహాలక్ష్మి దేవిగా భక్తులకు దర్శనమిస్తున్నారు. ఈ యొక్క పూజా కార్యక్రమంలో.. అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన దాతలు.. కుంజ .సురేష్. శ్రీవిద్య. నీతు శ్రీ ఈ పూజా కార్యక్రమంలో.. ఆలయ పూజారి. మాను పెళ్లి .వేణు స్వామి. విగ్రహ దాత. జనగం . నిధియా. భవాని స్వాములు.. పల్లపు. హరీష్. సురేష్ స్వామి. నాగచైతన్య. నిదియా. కీర్తి. రోహిత్. జంపన్న. శివకుమార్. ధనలక్ష్మి. భవాని స్వాముల ఆధ్వర్యంలో దాతల సహకారంతో అమ్మవారి పూజలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. భక్త మహాశయులంతా అమ్మవారి ఆలయానికి విచ్చేసి అమ్మవారి కృపకు పాత్రులు కావాల్సిందిగా కోరడం జరిగింది..

ఐదవ షెడ్యూల్ అంటే ఏమిటి?

- **భారత రాజ్యాంగంలో ఎందుకు పెట్టారు దాని యొక్క చరిత్ర వివరాలు.**
- **సూర్యోదయ వార్త. ప్రత్యేక కథనం..**

వెంకటాపురం. నూగూరు. అక్టోబర్ 17(సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

ఆంధ్రప్రాంతంలోతిరుగుబట్లు

గంజాం విశాఖ ఏజెన్సీ ప్రాంతాల ప్రతిఘటనలు ఆంధ్ర ప్రాంతంలోని గిరిజన ప్రాంతాల్లో కూడా బ్రిటీష్ వారి దోపిడీ అరాచకాలు భూస్వాములు మట్టాదారులు దోపిడికి వ్యతిరేకంగా తిరుగుబాట్లు జరిగాయి కోయిల తిరుగుబాట్లు183, 1862,1879లో నమోదయ్యాయి మన్యం/ రంపా తిరుగుబాట్లు(1922 -1924) అల్లూరి సీతారామరాజు గంటందొర మల్లుదొర నాయకత్వంలోఉమ్మడి విశాఖపట్నం తూర్పుగోదావరి ఏజెన్సీ ప్రాంతాలలో జరిగాయి.

తిరుగుబాటుకు కారణాలు..

- 1882 మద్రాస్ అటవీ చట్టం ద్వారా గిరిజనుల పోడుగు పోడు భూముల వ్యవసాయంపై ఆంక్షలు విధించడం మరియు వెట్టిచాకిరికి గురి చేయడం జరిగింది...

తెలంగాణ ప్రాంతంలో తిరుగుబాట్లు..

గోండుల పోరాటం 1940 ఆదిలాబాద్ ప్రాంతం కొమరం భీము నాయకత్వంలో నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా అటవీ నిబంధనలు మరియు జమీందారుల వేధింపులకు వ్యతిరేకంగా జల్ జంగిల్ జమీన్(నీరు అడవి భూమి) అనే నినాదంతో పోరాడారు

రాంజీ గోండు పోరాటం

రోహిల్లాల పోరాటం ప్రధానంగా ఆసిఫాబాద్ తాలూకా నిర్మల్ కేంద్రంగా జరిగింది అది ప్రధానంగా గోం డులు కొల్లాము కోయతెగల గిరిజనుల ప్రాంతం తిరుగుబాటుకు కారణం బానిస బ్రతుకులు వెట్టి చాకిరికి వ్యతిరేకంగా 1860 మార్చి ఏప్రిల్ రాంజీ గోండు నాయకత్వంలో పోరాటం చేశారు ఈ పోరాటంలో రాంజీ గోండు తో సహా వెయ్యి మంది ఆదివాసుల్ని నిర్మల్ ఎల్లపల్లి మార్గంలో 1860లో ఏప్రిల్ 9న ఉరి తీశారు.సోయం గంగులు పోరాటం ఉమ్మడి ఖమ్మం జిల్లా దమ్మపేటమండలంసోయం గంగులు నాయకత్వంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా లోని భూస్వాములకు రజాకార్లకు నిరంకుశ ఫ్యూడల్ సంస్కృతికి దౌర్జన్యాలకు వ్యతిరేకంగా 1946 నుంచి 1951 వరకు పోరాటం చేసినారు.ఉల్గులన్ / ముండా తిరుగుబాట్లు (1899 -1900) ప్రాంతం చోటా నాగపూర్ (జార్ఖండ్ రాష్ట్రం)బిర్సా ముండా నాయకత్వంలో చోటా నాగపూర్ ప్రాంతంలో ఆదివాసులను బ్రిటిష్ వారు మతమార్పిడిలు చేసేవారు అలా మతమార్పిడులు చేయడం వల్ల ఆదివాసుల సంస్కృతి సాంప్రదాయాలు దెబ్బతింటున్నాయని దానికి వ్యతిరేకంగా బిర్సాముండా పోరాటం చేశారు అలాగే సమూహ భూమి హక్కులు రద్దు చేశారు దానికి వ్యతిరేకంగా తిరుగుబాట్లు చేశారు..

సంతాల్ హుల్ తిరుగుబాట్లు (1855 -56)జార్ఖండ్ రాష్ట్రంలోని ఈస్ట్ ఇండియా కంపెనీకి వ్యతిరేకంగా సంతాల్ ప్రజలు తిరుగుబాట్లు చేశారు. జమీందారీ వ్యవస్థకు భూస్వాములకు వడ్డీ వ్యాపారస్తులకు వ్యతిరేకంగా జరిగిన సాయిధ తిరుగుబాటు ఇది 1855 జూన్ 30న ప్రారంభమై 1856 జనవరి 3ముగిసింది దీనికి నాయకత్వం నలుగురు అన్నదమ్ములు ప్రాతినిధ్యం వహించారు సిద్దు ముర్ము కానుహూ ముర్ము చాందు ముర్ము బైరవ ముర్ము ఈ పోరాటంలో సిద్దు కాన్హులతో సహా 60 వేల మంది పాల్గొనగా 15 వేల మంది మరణించారు పదుల గ్రామాలు నాశనమయ్యాయి దాని తర్వాత సంతాల ప్రాంతానికి ప్రత్యేక పరిపాలన ఏర్పాట్లు చేశారు. 1870 యాక్టు మరియు 1872 రెగ్యులేషన్ ద్వారా భూమి రెంటు సాంప్రదాయాలు అప్పుల సమస్యలపై ప్రత్యేక రక్షణ చర్యలు వచ్చాయి. ఇంకా ఇవే కాకుండా ఆదివాసి ప్రాంతాలలో చాలా చోట్ల తిరుగుబాట్లు జరిగాయి. ఈ ప్రత్యేక పాలన అనుభవమే 1874 షెడ్యూల్ జిల్లాల వ్యవస్థకు ముఖ్య పునాది.బ్రిటిష్ ప్రభుత్వంలో 1874 జిల్లా యాక్ట్ ఎందుకు ఏర్పాటు చేయవలసి వచ్చిందంటే ఆదివాసుల తిరుగుబాటులను ప్రతి చోట పరిశీలించిన తర్వాత ఆదివాసీ ప్రాంతాలలో సాధారణ చట్టాలు సాధారణ కోర్టులు సాధారణ రెవెన్యూ పరిపాలనను ఆదివాసి ప్రాంతాలలో యధాతధంగా అమలు చేయడం సమస్యలను పెంచుతుంది అందుకే 1874 షెడ్యూల్ డిస్టిక్ ఆక్ట్ తీసుకువచ్చారు..

ఈ చట్టం ద్వారా ఏవి అమలు కాకూడదు అమలు చేయాలి అవసరమైతేనే ప్రత్యేక అధికారాన్నిబ్రిటిష్ ప్రభుత్వానికి ఇచ్చారు.తరువాత తర్వాత 1935 గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆదివాసి ప్రాంతాలను ప్రధానంగా ఎక్సలుడెడ్ ఏరియా మరియు పార్టీయల్లీ ఎక్సలుడెడ్ ఏరియా గా వేరు చేసి ప్రత్యేక పరిపాలన విధానాన్ని ఏర్పాటు చేసినారు స్వాతంత్ర్యం తర్వాత ఈ చారిత్రక వ్యవస్థల నుంచి ఐదవ షెడ్యూల్ మరియు ఆరవ షెడ్యూలు వ్యవస్థలకు పునాది ఏర్పడింది.భారత రాజ్యాంగంలోని 5,6 షెడ్యూల్లో జైపాల్ సింగ్ ముండా పాత్ర ...

రాజ్యాంగ సభలో 1946- 1949 రూపొందిస్తున్నప్పుడు ఆదివాసీ సంప్రదాయాలు భూమి సంస్కృతి రక్షించడానికి ప్రత్యేక రాజ్యాంగ రక్షణ అవసరమా అని చర్చ జరిగింది. దీని ఫలితంగానే 5,6 షెడ్యూలు ఏర్పాడాయి.ఐదవ షెడ్యూలు రూపకల్పంలో జైపాల్ సింగ్ ముండా పాత్ర ప్రత్యేకమైనది.1947లో ఏ.వి తక్కర్ నాయకత్వంలోని ఎక్స్లూడెడ్ పార్టీయల్లీ ఎక్స్లూడెడ్ ఏరియాస్ సబ్ కమిటీలో జైపాల్ సింగ్ ముండా సభ్యుడు జైపాల్ సింగ్ ముండ 5 సెప్టెంబర్ 1949లో రాజ్యాంగ సభలో 5వ షెడ్యూల్ పైన జరిగిన చర్చల్లో ఆయన చేసిన ప్రతిపాదనలు చాలా ముఖ్యమైనవి ఆయన ప్రధానంగా ఆదివాసులకు రక్షణ ఉండాలి టి.ఎ.సి నిజమైన అధికార పూర్వక పాత్ర ఉండాలని ఆయన అన్నారు.

1. పారా 3 రాష్ట్రపతి వార్షిక నివేదికషెడ్యూలు ప్రాంతాల్లో పాలన శాంతి మరియు అభివృద్ధికై గవర్నర్ ప్రతి సంవత్సరం లేదా రాష్ట్రపతి కోరినప్పుడు రాష్ట్రపతికి ప్రత్యేక నివేదికలు సమర్పించాలి.

- కేంద్ర ప్రభుత్వం ఈ ప్రాంతాలపైన రాష్ట్ర ప్రభుత్వాలకు అవసరమైన ఆదేశాలు ఇస్తుంది నివేదిక ప్రతిపాదికంగా జైపాల్ సింగ్ ముండా ఏమన్నారంటే షెడ్యూల్ ఏరియాలో లేని షెడ్యూల్ ట్రైబల్ కూడా ఉన్నారు కాబట్టి వారి పరిస్థితులను కూడా గవర్నర్ నివేదికలో ఉండాలని అన్నారు.పారా 4- ఆదివాసి అడ్వైజరీ కౌన్సిల్ జైపాల్ సింగ్ ముండా ప్రతిపాదన ప్రకారం టిఎసి కేవలం గవర్నర్ అడిగినప్పుడు సలహా ఇచ్చే సంస్థ కాకుండా షెడ్యూల్ ట్రావెల్స్ పరిపాలన అభివృద్ధి సంక్షేమానికి సంబంధించిన అన్ని విషయాల్లో గవర్నర్ కు సలహా ఇవ్వగల సంస్థగా ఉండాలని కోరారు.టి ఏ సి ని గవర్నర్ నియమిస్తారు చైర్మన్ నియామకం మొత్తం 20 మంది సభ్యులు ఉంటారు అందులో 3/4 వంతు మంది ఆ రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికైన గిరిజన ఎస్టీ ఎమ్మెల్యేలు ఉంటారు...పారా - 5 లో గవర్నర్ అధికారాలపై టీఎస్ సలహాకు ప్రాధాన్యం షెడ్యూల్ ఏరియాలో చట్టాలను మార్చడం మినహాయించటం వంటి గవర్నర్ అధికారాలను ఉపయోగించి రెగ్యులరేషన్ చేయడం వంటి విషయాల్లో టిఎస్సి సలహా ఉండాలి అని ఆయన ప్రతిపాదించారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేసే చట్టాలను జీవోలను మార్చడం లేదా రద్దు చేసే అధికారం గవర్నర్ కు ఉంటుంది.భారతదేశంలోని ఐదవ షెడ్యూలు రాష్ట్రాలు 1.ఆంధ్రప్రదేశ్ 2.తెలంగాణ 3.జార్ఖండ్ 4.ఒడిస్సా 5.సతీ?స్ గర్ 6.మధ్యప్రదేశ్ 7.మహారాష్ట్ర 8.రాజస్థాన్ 9.హిమాచల్ ప్రదేశ్ 10.గుజరాత్ షెడ్యూల్ ప్రాంతాలుగా ప్రమాణాలు ఏమిటంటే ఏదైనా ఒక ప్రాంతాన్ని షెడ్యూల్ కింద చేర్చడానికి రాజ్యాంగంలోని ప్రత్యక్షంగా డేబర్ కమిషన్ (1960-61) సిఫార్సుల ఆధారంగా కింది అంశాలను ప్రామాణికంగా తీసుకుంటారు .ఆ ప్రాంతాలలో గిరిజన జనాభా అధికంగా కనీసం 50% లేదా అంతకంటే ఎక్కువగా ఉండటంపరిపాలనకు వీలుగా ఒక నిర్దిష్ట పరిమాణం కలిగిన ప్రాంతంగా జిల్లా బ్లాకు లేదా మండలం అయి ఉండాలి రాష్ట్రపతికి ఒక ప్రాంతాన్ని షెడ్యూల్ ప్రాంతంగా ప్రకటించే లేదా రద్దు చేసే పూర్తి అధికారం రాష్ట్రపతికి మాత్రమే ఉంటుంది. అయితే గిరిజన జనాభా అద్దికంగాఉండి 5వ షెడ్యూల్ లో గ్రామాలుగా అధికారికంగా ప్రకటించని ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలో షెడ్యూల్ ఏరియాలో 805 గ్రామాలు ఉన్నాయి. తెలంగాణ 252 ఆంధ్రప్రదేశ్ 553గ్రామాలు ఉన్నాయి. రాజ్యాంగంలో ఐదవ షెడ్యూలు ఉండటం వలన ఆదివాసీల షెడ్యూల్డ్ ప్రాంతాలలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేసే చట్టాలు జీవోలు హక్కులు సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నాయి. ఐదవ షెడ్యూల్ గురించి ఆదివాసి ప్రజలు సంఘాలు రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులకు మేధవులకు ఉద్యోగులకు యువ తకు అందరికీ అవగాహన కలిగి ఉండాలని ఆయన వివరించారు...



- చింత సమ్మయ్య
అడ్వకేట్ ఎం . ఏ , ఎల్ ఎల్ ..ఎం , హెచ్ పి టి ,

ప్రెస్ క్లబ్‌కు నిరుపయోగంగా ఉన్న గదిని కేటాయించాలి

- **టీపీసీసీ ప్రధాన కార్యదర్శికి నాగ సీతారాములుకి వినతి**
- **సుజాతనగర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చల్లగుండ్ల నరేష్ కుమార్ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ కోసం నాగ**

సీతారాములుకి వినతి పత్రం అందచేత

సుజాతనగర్, సూర్యోదయ వార్త 17 అక్టోబర్ :

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సుజాతనగర్ కార్పొరేషన్ పరిధిలోని ఎమ్మార్వో కార్యాలయం పక్కన ఖాళీగా ఉన్న చిన్న గదిని సుజాతనగర్ ప్రెస్ క్లబ్‌కు కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నాగ సీతారాములు ప్రెస్ క్లబ్ ప్రతినిధులు కోరారు. ఈ



మేరకు సుజాతనగర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చల్లగుండ్ల నరేష్ కుమార్ ఆధ్వర్యంలో క్లబ్ కార్యవర్గ సభ్యులు నాగ సీతారాములు కలిసి వినతిపత్రం అందజ చేశారు. ఈ సందర్భంగా నాగ సీతారాములు మాట్లాడుతూ, సుజాతనగర్‌లోని అందరు విలేకరులకు న్యాయం చేసేలా ప్రెస్ క్లబ్ ఏర్పాటు కోసం తన వంతు ప్రయత్నం చేస్తానని, ఈ విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు సహకరిస్తానని తెలిపారు. ఇది అందరి కోసం ఏర్పాటు చేసే ప్రెస్ క్లబ్ అని, జర్నలిస్టుల సమావేశాలకు, వివిధ కార్యక్రమాల నిర్వహణకు ఒక ప్రత్యేక గది ఎంతో అవసరమని ఆయన అన్నారు.ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో పాత్రికేయులు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఎమ్మార్వో కార్యాలయం పక్కన ఖాళీగా ఉన్న గదిని ప్రెస్ క్లబ్‌కు కేటాయించేందుకు సహకరించాలని ఆయనను ప్రెస్ క్లబ్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. సుజాతనగర్ ప్రెస్ క్లబ్‌కు గది కేటాయింపు విషయంలో సానుకూలంగా స్పందించి సహకరించాలని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అధ్యక్షులు చల్లగుండ్ల నరేష్ కుమార్ కార్యవర్గ సభ్యులు కోరారు.

కొడిశల గ్రామంలో నూతన సీసీ రోడ్డు ప్రారంభం..

- **రోడ్ల అభివృద్ధి పనులను ప్రారంభించిన. లింగాల గ్రామపంచాయతీ సర్పంచ్- మొగిలిపల్లి రవీందర్.**

తాడ్వాయి. ములుగు జిల్లా అక్టోబర్ 17(సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

ములుగు జిల్లా ఎస్ఎస్ తాడ్వాయి మండలం లింగాల గ్రామపంచాయితీ పరిదిలో ఉన్న కోడిశాల గ్రామంలో వచ్చిన నూతన 3 సీసీ రోడ్లకు లింగాల గ్రామ పంచాయతీ సర్పంచ్ మొగిలి పెళ్లి రవీందర్ ముఖ్య అతిథిగా వచ్చి కొబ్బరికాయ కొట్టి పను లను ప్రారంభించారు. ఈ సందర్భంగా లింగాల గ్రామ పంచాయతీ సర్పంచ్- మొగిలిపల్లి రవీందర్ మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న మట్టి రోడ్లను సిసి రోడ్లుగా మార్చే విధంగా నిధులు మంజూరు చేసిన మంత్రి దనసరి అనసూయ సీతక్కకు ప్రత్యేకంగా గ్రామపంచాయతీ ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నట్టు తెలిపారు. అలాగే గ్రామప ంచాయతీలో మరెన్నో సంక్షేమ పథకాలు నిరుపేద కుటుంబాలకు అదేవిధంగా తాను సాయ సహకారాలు చేపడుతానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఏఈ రాము అలాగే వార్డ్ మెంబర్లు మంకిడి జగన్ మంకిడి నాగేశ్వరరావు మరియు పిసా మొబైల్



ఈక రవీందర్ గ్రామస్తులు చేల సారయ్య కొట్టం బాలయ్య చేల ఎర్రయ్య యాప సతీష్ మొగిలిపల్లి రాజులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..

తెలుగు దినపత్రిక
సూర్యోదయ వార్త
ప్రతి అక్షరం ప్రజల కోసం...

గ్రామ సమస్యలు పరిష్కరించాలి..


వీరభద్రవరం గ్రామపంచాయతీ కార్యదర్శి స్వరూప కు వినతి పత్రం అందజేసిన బిఆర్ఎస్ నాయకులు..



వెంకటాపురం. నూగూరు అక్టోబర్ 17(సూర్యోదయ వార్త)

ములుగు జిల్లా వెంకటాపురం మండలం వీరభద్రవరం గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలంటూ. ప్రజలకు సదుపాయాలు కల్పించాలని బిఆర్ఎస్ నాయకులు పంచాయతీ కార్యదర్శి స్వరూప కు వినతి పత్రం అందజేశారు. వీధి దీపాలు. త్రాగునీరు. మురుగు కాలువల శుభ్రత. చెత్త తొలగింపు. దోమల నివారణ. అంతర్గత రహదారుల మరమ్మతులు. చేపట్టాలని కోరారు. బతుకమ్మ పండగ నేబద్యంలో గద్దెల వద్ద పరిశుభ్రత. విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

చివరి దశకు కొండాయి బ్రిడ్జి..
అయినా ఇబ్బందులు తప్పవు..!



ఏటూరు నాగారం. అక్టోబర్ 17(సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

ములుగు జిల్లా ఏటూరు నగరం మండలం కొండాయి వద్ద నిర్మిస్తున్న నూతన బ్రిడ్జి పనులు చివరి దశకు చేరుకున్నాయి. దసరా పండుగ నాటికి ముంపు గ్రామాల ప్రజలకు అందుబాటులోకి వస్తుందని ఆశించినప్పటికీ పనులు పూర్తి కాలేదు. బిజీ స్లాబుల నిర్మాణం పూర్తి అవ్వగా సైడ్ ప్రొటెక్షన్ వాల్ పనులు ఇంకా కొనసాగుతున్నాయి. దీంతో కొండాయి తో సహా ముంపు గ్రామాల ప్రజలకు రాకపోకల ఇబ్బందులు మరికొన్ని రోజులు తప్పేలా లేవు . అధికారులు వెంటనే స్పందించి పనులు వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ముగిసిన వాలీబాల్ టోర్నీ...



వాజేడు. ములుగు జిల్లా అక్టోబర్ 17(సూర్యోదయ వార్త)

ములుగు జిల్లా వాజేడు మండలం చెరుకూరు గ్రామంలో విజయదశమి సందర్భంగా నిర్వహించిన వాలీబాల్ టోర్నీ శనివారం ముగిసింది. ఈ టోర్నీలో ఎనిమిది జట్లు పాల్గొనగా శ్రీరామ్మగర్ జట్టు విజేతగా చెరుకూరు జట్టు రన్న రప్ గా. బయ్యారం జట్టు మూడో స్థానంలో నిలిచాయి. విజేతలకు రూ 10 వేల నగదును మహంకాళి యూత్. రెండు మూడు బహుమతులను ఏఎన్ఎస్ అందజేశాయి. ఆదివాసి నవనిర్మాణ సేన జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్ మాట్లాడుతూ. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి మద్యం సేవించడం దూరంగా పెట్టి క్రీడలపై దృష్టి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు. ఏఎన్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఏటూరునాగారంలో ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతి..



ఏటూరు నాగారం. అక్టోబర్ 17(సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

ములుగు జిల్లా ఏటూరు నాగారం మండల కేంద్రంలోని వై జంక్షన్ సమీపంలో శనివారం రాత్రి ఆర్టీసీ బస్సు ఢీకొని హనుమయ్య అనే వ్యక్తి మృతి చెందాడు. రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న ఆయనను బస్సు ఢీకొట్టడంతో ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలిపారు. ఈ ఘటనలో హనుమయ్య అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. మృతుడి పూర్తి వివరాలు ప్రమాదానికి గల కారణాలు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది..

అత్యవసర పంపులు సిద్ధం చేయాలి: మంత్రి సీతక్క

ఎల్నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితులు ఎలా ఉన్నా రాష్ట్రంలో ప్రజలకు తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు కార్యాచరణ ప్రణాళికను పకడ్బందీగా అమలు చేస్తున్నామని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి సీతక్క స్పష్టం చేశారు. తాగునీటి అవసరాలకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ అందుబాటులో ఉన్న నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎట్టి పరిస్థితుల్లోనూ మంచినీటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ప్రత్యామ్నాయ ఏర్పాట్లు సిద్ధం చేయాలని సూచించారు. ఎర్రమంజిల్‌లోని గ్రామీణ తాగునీటి సరఫరా కార్యాలయంలో శనివారం మంత్రి సీతక్క ఎల్నినో ప్రభావం నేపథ్యంలో తాగునీటి సరఫరాపై ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. రిజర్వాయర్ల వారీగా నీటి నిల్వలు, ప్రస్తుత తాగునీటి సరఫరా పరిస్థితులు, రానున్న వేసవిలో ఎదురయ్యే అవసరాలు, వాటిని అధిగమించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమగ్రంగా చర్చించారు. ఈ సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ దాన కిషోర్, పంచాయతీరాజ్ కమిషనర్ దివ్య దేవరాజన్, ఈఎన్సీ కృపాకర్ రెడ్డి, వివిధ స్థాయిలకు చెందిన చీఫ్ ఇంజినీర్లు, సూపరింటెండింగ్ ఇంజినీర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు పాల్గొన్నారు.

తాగునీటికే మొదటి ప్రాధాన్యత:

నవంబర్ 1వ తేదీలోపు సాగునీటి అవసరాలు తీరిన అనంతరం రిజర్వాయర్లలో అందుబాటులో ఉన్న నీటిని



తాగునీటి అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ వినియోగించేలా ప్రణాళిక రూపొందించాలని మంత్రి సూచించారు. రిజర్వాయర్లలో నీటి నిల్వలు డెడ్ స్టోరేజీ స్థాయికి చేరినా సరఫరాకు ఆటంకం కలగకుండా అత్యవసర పంపులను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. అవసరమైన పంపులను సమీకరించి కనీసం 100 పంపులను అందుబాటులో ఉంచాలని, పనిచేయని పంపులకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని స్పష్టం చేశారు.

గ్రామస్థాయి నుంచే వేసవి కార్యాచరణ:

రానున్న యాసంగి సీజన్‌లో ఆరుతడి పంటలకు ప్రాధాన్యతనిచ్చేలా రైతులకు గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని మంత్రి సూచించారు. నవంబర్ మొదటి వారంలో జిల్లా కలెక్టర్లతో కలిసి గ్రామీణ నీటి సరఫరా, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల అధికారులు సమీక్షలు నిర్వహించి వేసవి కార్యాచరణను వేగవంతం చేయాలన్నారు. . తాగునీటి పైప్‌లైన్లలో లీకేజీలు లేకుండా నిరంతరం పర్యవేక్షించాలని, ఇతర శాఖలు రోడ్డు మరమ్మతులు, నిర్మాణ పనులు చేపట్టే సమయంలో తాగునీటి పైప్‌లైన్లు దెబ్బతినకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నిర్మాణ పనుల కారణంగా పైప్‌లైన్లు దెబ్బతింటే సంబంధిత శాఖలే బాధ్యత వహించేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పైప్‌లైన్లు దెబ్బతిన్న సందర్భాల్లో వెంటనే మరమ్మతులు పూర్తి చేసి నీటి సరఫరాను పునరుద్ధరించాలని స్పష్టం చేశారు.

అత్యవసర నిధులతో తక్షణ చర్యలు:

తాగునీటి సమస్యలు తలెత్తే ప్రాంతాల్లో ఆలస్యం లేకుండా చర్యలు చేపట్టేందుకు జిల్లా కలెక్టర్ల వద్ద అందుబాటులో ఉన్న అత్యవసర నిధులతో పాటు ఎస్ డీఎఫ్ నిధులను కూడా నిబంధనల ప్రకారం వినియోగించుకోవాలని మంత్రి సూచించారు. సింగూరు రిజర్వాయర్ మినహా ఇతర రిజర్వాయర్లలో తాగునీటి అవసరాలకు ఇబ్బందులు తలెత్తకుండా తగిన నీటి నిల్వలు ఉన్నాయని మంత్రి తెలిపారు. సింగూరు రిజర్వాయర్‌పై ఆధారపడిన జిల్లాల్లో తాగునీటి సరఫరాకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై ఈ నెల 23న ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. ముందస్తు ప్రణాళికలు, నీటి వనరుల సమర్థ వినియోగం, నిరంతర పర్యవేక్షణతో రానున్న వేసవిలోనూ ప్రజలకు మంచినీటి సమస్యలు రాకుండా ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా రెండోసారి సయ్యద్ హుస్సేన్

ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ శ్రేణులు..

వెంకటాపురం. నూగూరు. అక్టోబర్ 17(సూర్యోదయ వార్త.)

ములుగు జిల్లా వెంకటాపురం మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా సయ్యద్ హుస్సేన్ రెండోసారి ఎన్నిక కావడంతో పార్టీ శ్రేణుల్లో వర్షం వ్యక్తం అయింది. ఈ సందర్భంగా శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు. కార్యకర్తలు. అనుబంధ సంఘాల నాయకులు. ప్రజా ప్రతినిధులు. ఆయనకు శు భాకాంక్షలు తెలిపారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిట్టెం సాయి కృష్ణ. వెంకటాపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్. తాటి సరస్వతి. ఉప సర్పంచ్ ఎస్ కే సన్నీ. వార్డు సభ్యులు శాలువాతో సయ్యద్ హుస్సేన్ ను ఘనంగా సన్మానించారు ఆయన నాయకత్వంలో గ్రామ గ్రామాన . కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావాలని రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ప్రతి గ్రామంలో రెపరెపలాడాలని ఆకాంక్షించారు..



బతుకమ్మ ఫిలిం మేకర్ చాలెంజ్‌లో సాంబశివరావుకు అవార్డు.!

వెంకటాపురం. నూగూరు. అక్టోబర్ 17(సూర్యోదయ వార్త)

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన బతుకమ్మ యంగ్ ఫిలిం మేకర్ ఛాలెంజ్ లో వెంకటాపురం వాసి రాగం సాంబశివరావు పార్టిఫి పేషన్ అవార్డు అందుకున్నారు. ఈ పోటీలో భాగంగా రూపొందించిన హైడ్రా బతుకమ్మ పార్ట్ ఫిలిం కు ఈ గుర్తింపు లభించింది. హైదరాబాదులోనే శిల్పకళా వేదికలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో గ ద్దర్ కుమార్తె వెన్నెలక్క చేతుల మీదుగా సాంబశివరావు అవార్డును స్వీకరించారు. ఈ షార్ట్ ఫిలిం లో మరికల పాఠశాలలో పనిచేస్తున్న



ఉపాధ్యాయుడు విజయ్ ఆయన భార్య శ్రావణి తో పాటు పాఠశాల విద్యార్థులు నటించడం బతుకమ్మ పండుగ ప్రాధాన్యతను చాటి చెప్పేలా రూపొందించిన ఈ చిత్రంలో విద్యార్థులు భాగస్వాములై తమ ప్రతిభను ప్రదర్శించారు. వెంకటాపురం మండలానికి చెందిన సాంబశివరావు రాష్ట్రస్థాయి ఛాలెంజ్ లో పాల్గొని అవార్డు అందుకోవడం పై స్థానికులు వర్షం వ్యక్తం చేశారు. షార్ట్ ఫిలింలో నటించిన ఉపాధ్యాయుడు విజయ్. శ్రావణి విద్యార్థులను పలువురు అభినందించారు.

ప్రజల భాగస్వామ్యంతో పక్కాగా జనాభా లెక్కలు : భారతి హోళీ కేరి

: జనాభా గణనలో స్వీయ గణన ద్వారా ప్రజల భాగస్వామ్యాన్ని పెంచి, సమయాన్ని ఆదా చేయడంతోపాటు కచ్చితమైన సమాచారాన్ని సేకరించాలని రాష్ట్ర సెన్సస్ ఆపరేషన్స్ డైరెక్టర్ భారతి హోళీ కేరి సూచించారు. జనాభా గణనలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. శనివారం సంగారెడ్డి కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జనాభా గణన రెండో దశపై ఛార్జ్ క్లర్కులు, సాంకేతిక సహాయకులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌తో కలిసి అధికారులకు పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా భారతి హోళీ కేరి మాట్లాడుతూ, జనాభా గణన మొదటి దశలో గృహాల జాబితా, గృహాల వివరాలు, కుటుంబ సభ్యుల సంఖ్యకు సంబంధించిన సమాచారాన్ని సేకరించినట్లు తెలిపారు. రెండో దశలో ప్రతి వ్యక్తికి సంబంధించిన వివరాలను నిబంధనల ప్రకారం కచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. స్వీయ గణనకు ప్రాధాన్యతనిస్తూ కుటుంబ సభ్యుల వివరాలను సంబంధిత యాప్‌లో ముందుగానే నమోదు చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. స్వీయ గణన పూర్తయిన తర్వాత ఎన్యూమరేటర్లు ఆయా కుటుంబాలను సందర్శించి, నమోదైన వివరాలను



పరిశీలించాలని సూచించారు. సందేహాలుంటే నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ఈ విధానం వల్ల ప్రజల సమయం ఆదా కావడంతోపాటు ఎన్యూమరేటర్ల పనిభారం తగ్గుతుందని వివరించారు.

జిల్లాలో నిర్దిష్ట సమయంలో స్వీయ గణన లక్ష్యాలను సాధించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ప్రభుత్వ ఉద్యోగులు, ఇతర శాఖల సిబ్బంది సహకారంతో ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. గతంలో నిర్వహించిన గృహాల జాబితా తయారీ ప్రక్రియలో సేకరించిన వివరాలను ప్రస్తుత క్షేత్రస్థాయి పరిస్థితులతో సరిపోల్చి పరిశీలించాలని డైరెక్టర్ సూచించారు. జనాభా పెరుగుదల, కొత్త నిర్మాణాలు, వలసలు, గుర్తింపునకు నోచుకోని నివాసాలు, సంస్థాగత గృహాలు, ఖాళీ ఇళ్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి నిర్దేశిత నమూనాలో నమోదు చేయాలన్నారు. ఇళ్లు లేని వ్యక్తులతో సహా అర్హులైన ప్రతి ఒక్కరి వివరాలు జనాభా గణనలో నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి సీపీఓ గీత, ఛార్జ్ క్లర్కులు, సాంకేతిక సహాయకులు, మాస్టర్ ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు దినపత్రిక
సూర్యోదయ వార్త
ప్రతి అక్షరం ప్రజల కోసం...



నన్ను నేను నిరూపించుకునే స్థాయికి రావడమే నా జీవితంలో అసలైన విజయం

నేచురల్ బ్యూటీ సాయి పల్లవి త్వరలోనే 'రామాయణ' వంటి అత్యంత భారీ పాన్-ఇండియా ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈ ప్రతిష్టాత్మక చిత్రం రాబోయే దీపావళి కానుకగా నవంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రాబోతోంది. ఈ క్రమంలో సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా సాయి పల్లవి తాజాగా 'జయమ్ము నిశ్చయమ్మురా సీజన్-2' టాక్ షోలో పాల్గొని, తన కెరీర్ తొలినాళ్లలోని చేదు తీపి అనుభవాలను పంచుకున్నారు. నటుడు జగపతి బాబు హోస్ట్‌గా వ్యవహరిస్తున్న ఈ షోలో.. 'మీ జీవితంలో జయమ్ము నిశ్చయమ్మురా అనిపించిన ప్రత్యేక సంఘటన ఏది?' అని సాయి పల్లవిని ప్రశ్నించారు. దానికి ఆమె రియాక్ట్ అవుతూ.. తన డాన్స్ కెరీర్ ప్రారంభంలో ఒక ప్రముఖ డాన్స్ రియాలిటీ షో వేదికపై ఓడిపోయానని, కానీ సరిగ్గా అదే స్టేజ్‌పై కొన్నాళ్ల తర్వాత ప్రభుదేవా మాస్టర్ కొరియోగ్రఫీలో తాను 'రౌడీ బేబీ' పాటకు డాన్స్ చేయడం జీవితంలో మర్చిపోలేని మలుపు అని చెప్పారు. ఓటమి ఎదురైన చోటే తనను తాను నిరూపించుకుని, అంతటి గొప్ప స్థాయికి చేరుకోవడాన్ని తన నిజమైన విజయంగా భావిస్తానని ఆమె తెలిపారు. కేవలం అదృష్టం ఉంటేనే విజయం వస్తుందంటే తాను నమ్మనని సాయి పల్లవి స్పష్టం చేశారు. మనం పడే కష్టమే మనల్ని సరైన స్థానంలో నిలబెడుతుందని, కష్టపడి పనిచేస్తే సక్సెస్ అనేది వెతుక్కుంటూ ఆటోమేటిక్‌గా వస్తుందని చెప్పారు. తన జీవిత ప్రయాణంలో ఎదురైన అనుభవాలే దీనికి ప్రత్యక్ష నిదర్శనమని సాయి పల్లవి వెల్లడించారు.

విజువల్ వండర్‌గా 'రామాయణం' కొత్త ట్రైలర్..

శ్రీరాముడిగా రణ్‌బీర్, రావణాసురుడిగా యశ్ అదుర్స్!



ఇండియన్ సినిమా చరిత్రలో భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న మైథలాజికల్ ప్రాజెక్ట్ 'రామాయణ: రైజ్ ఆఫ్ ఎ లెజెండ్' నుంచి మేకర్స్ కొత్త ట్రైలర్‌ను విడుదల చేశారు. హిందీతో పాటు తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఒకేసారి ఈ సరికొత్త ట్రైలర్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. 'దంగల్' వంటి ఇండస్ట్రీ హిట్ సినిమాలను అందించిన ప్రముఖ దర్శకుడు నితేష్ తివారీ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు.

తాజాగా విడుదలైన ఈ రెండో ట్రైలర్ సినిమాపై అంచనాలను నెక్ట్ లెవెల్‌కి తీసుకెళ్లింది. ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌బీర్ కపూర్ శ్రీరాముడిగా కనిపించనుండగా, టాలీవుడ్ సెన్సేషన్ సాయి పల్లవి సీతాదేవి పాత్రలో అమాయకత్వంతో మెప్పించనున్నారు. ఇక రాకింగ్ స్టార్ యశ్ పవర్‌ఫుల్ రావణాసురుడి పాత్రలో భీకరంగా కనిపిస్తున్నాడు. ఇక ఈ చిత్రం మొదటి భాగం నవంబర్ 5, 2026న ప్రపంచవ్యాప్తంగా అట్టహాసంగా థియేటర్లలో విడుదల కానుంది. ఐమ్యాక్స్ ఫార్మాట్‌లోనూ విడుదలవుతున్న ఈ చిత్రం ఇండియన్ సినిమా స్థాయిని గ్లోబల్ స్థాయిలో నిలబెడుతుందని తాజా ట్రైలర్ స్పష్టం చేస్తోంది.

హాలీవుడ్ విజువల్ ఫీస్ట్ 'నార్నియా' ట్రైలర్ వచ్చేసింది.!



ప్రముఖ హాలీవుడ్ దర్శకురాలు బార్బీ ఫేమ్ గ్రెటా గెర్విగ్ తెరకెక్కిస్తున్న ప్రతిష్టాత్మక ఫాంటసీ చిత్రం 'నార్నియా: ది మెజీషియన్స్ నెఫ్యూ'. ఈ సినిమా ట్రైలర్‌ను చిత్రబృందం తాజాగా విడుదల చేసింది. సీ.ఎస్. లూయిస్ రాసిన ప్రసిద్ధ నవల ఆధారంగా రూపొందుతున్న ఈ చిత్రంపై సినిమా ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. మాయాజాలం, ఉత్కంఠభరిత సన్నివేశాలు మరియు అద్భుతమైన పాత్రలతో ప్రేక్షకులను మరో అద్భుత లోకంలోకి తీసుకెళ్లేందుకు ఈ చిత్రం సిద్ధమవుతోంది. ఇక ఈ సినిమా 2027 ఫిబ్రవరి 12న ఇండియాలో ఘనంగా థియేటర్లలో విడుదల కాబోతుంది.

ఈ చిత్ర ట్రైలర్‌లో నార్నియా అనే అద్భుత ప్రపంచాన్ని అత్యంత సుందరంగా పరిచయం చేశారు. ఈ సినిమాలో డేవిడ్ మెక్‌కెన్నా డిగరీ కిర్క్ పాత్రలో, బీట్రైస్ క్యాంప్‌బెల్ పాలీ ప్లమ్మర్ పాత్రలో నటిస్తున్నారు. వీరిద్దరి సాహసోపేత ప్రయాణమే నార్నియా అనే మాయా ప్రపంచంలోకి దారితీస్తుంది. అలాగే ఎమ్మా మాకీ యువ జాడిస్ పాత్రలో, అనుభవజ్ఞుడైన నటుడు డేనియల్ క్రెయిగ్ అంకుల్ ఆండ్రూ పాత్రలో అలరించనున్నారు. వీరితో పాటు కేరీ ముల్లిగన్, కోబ్నా హోల్ట్‌బ్రూక్-స్మిత్, ప్రఖ్యాత నటి మెరిల్ స్ట్రీప్ తదితరులు ఈ చిత్రంలో కీలక పాత్రలు పోషిస్తున్నారు.

గతంలో 'బార్బీ' వంటి ప్రపంచవ్యాప్తంగా సంచలన విజయం సాధించిన చిత్రాన్ని అందించిన ప్రతిభావంతురాలైన గ్రెటా గెర్విగ్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్‌లుక్ పోస్టర్లు సినిమాపై ఆసక్తిని పెంచగా, తాజాగా విడుదలైన ట్రైలర్‌తో చిత్రంలోని పాత్రలు మరియు కథా ప్రపంచంపై ప్రేక్షకులకు మరింత స్పష్టత వచ్చింది.

సీ.ఎస్. లూయిస్ రచించిన 'ది క్రానికల్స్ ఆఫ్ నార్నియా' పుస్తకాల ప్రచురణ క్రమంలో 'ది మెజీషియన్స్ నెఫ్యూ' ఆరో పుస్తకమైనప్పటికీ, కథాక్రమం ప్రకారం ఇది ప్రసిద్ధ చిత్రం 'ది లయన్, ది విచ్ అండ్ ది వార్డ్‌రోబ్'కు ముందు జరిగే సంఘటనలను వివరిస్తుంది. అసలు నార్నియా ప్రపంచం ఎలా ఆవిర్భవించిందనే ప్రధానాంశాన్ని ఈ చిత్రం కళ్లకు కట్టినట్లు చూపించనుంది. ప్రముఖ ఓటీటీ దిగ్గజం నెట్‌ఫ్లిక్స్ నిర్మిస్తున్న ఈ భారీ చిత్రాన్ని సోనీ పిక్చర్స్ రీలీజింగ్ ఇంటర్నేషనల్ సంస్థ ప్రపంచవ్యాప్తంగా పంపిణీ చేస్తోంది. నార్నియా కొత్త లోకాన్ని అనుభవించడానికి ప్రేక్షకులు 2027 ఫిబ్రవరి 12 వరకు వేచి చూడాల్సిందే.

వెంకీ, త్రివిక్రమ్ 'ఆదర్శ కుటుంబం' మరోసారి వాయిదా.?



టాలీవుడ్ ప్రేక్షకులతో పాటు విక్టరీ వెంకటేశ్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న క్రేజీ కాంబినేషన్ సినిమా మరోసారి వాయిదా పడిన సంగతి తెలిసిందే. విక్టరీ వెంకటేశ్ కథానాయకుడిగా, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'ఆదర్శ కుటుంబం'. ఈ సినిమాపై మొదటి నుంచే భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే, గతంలో పలుమార్లు విడుదల తేదీ మారిన ఈ చిత్రం, తాజాగా అక్టోబర్ 9న థియేటర్లలోకి రావాల్సి ఉండగా.. మరోసారి వాయిదా పడటం అభిమానులను తీవ్ర నిరాశకు గురిచేసింది. సినిమా చివరి దశలో సాంకేతిక పనులు అనుకున్న సమయానికి పూర్తికాకపోవడంతోనే విడుదలను వాయిదా వేయాల్సి వచ్చిందని నిర్మాత నాగవంశీ వెల్లడించారు. ముఖ్యంగా ఫైనల్ ఆడియో మరియు విజువల్ మిక్సింగ్ పనులకు మరింత సమయం అవసరమైందని, సినిమాను హడావుడిగా విడుదల చేసి నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. మొదట అక్టోబర్ 9న విడుదల కావాల్సిన ఈ సినిమాను, అక్టోబర్ 30న ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలనే ఆలోచనలో ఉన్నట్లు ఇటీవల ఇండస్ట్రీ వర్గాల్లో జోరుగా ప్రచారం జరిగింది. అయితే, ఆ తేదీపై ఇప్పటివరకు చిత్రబృందం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. వెంకటేశ్‌తో పాటు ఇతర నిర్మాతలతో చర్చలు జరిపిన తర్వాతే కొత్త విడుదల తేదీని అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది.

ఇదిలా ఉంటే, ఈ సినిమాలో వెంకటేశ్ ఒక విభిన్నమైన మధ్యతరగతి కుటుంబానికి చెందిన వ్యక్తిగా కనిపించనున్నారు. కుటుంబంలో జరిగే ఆసక్తికర సంఘటనలు, భావోద్వేగాలు, వినోదం మరియు కొన్ని అనూహ్య మలుపులతో ఈ కథ సాగనున్నట్లు ఇప్పటికే విడుదలైన టీజర్ ద్వారా స్పష్టమైంది. ఈ చిత్రంలో శ్రీనిధి శెట్టి కథానాయికగా నటిస్తుండగా.. నారా రోహిత్, నివేదా పేతురాజ్, రావు రమేశ్, సత్య, బ్రహ్మాజీ, వెన్నెల కిశోర్ తదితరులు కీలక పాత్రల్లో అలరించనున్నారు. ఎస్.ఎస్. తమన్ ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు. మొత్తానికి, వెంకీ-త్రివిక్రమ్ కాంబో మ్యాజిక్‌ను తెరపై చూడాలంటే అభిమానులు మరికొంత కాలం వేచి చూడక తప్పదు.

రా అండ్ రస్టిక్ యాక్షన్ లవ్ స్టోరీతో రానున్న 'డానీ'..

టాలీవుడ్‌లో వైవిధ్యమైన కథాంశాలతో ప్రేక్షకులను అలరిస్తున్న యువ హీరో ఆశిష్ గాంధీ, టాలెంటెడ్ డైరెక్టర్ కళ్యాణ్‌జీ గోగణ కాంబినేషన్‌లో వస్తోన్న మోస్ట్ అంటెసిపేటెడ్ మూవీ 'డానీ'. గతంలో వీరిద్దరి కలయికలో వచ్చిన 'నాటకం' సినిమా ఎలాంటి సంచలనం సృష్టించిందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఇప్పుడు అదే జోరుతో అంతకుమించిన ఇంటెన్సివ్ కంటెంట్‌తో ఈ కొత్త సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. రిజ్వాన్ ఎంటర్టైన్మెంట్, కళ్యాణ్‌జీ కంటెంట్ పిక్చర్స్ పతాకాలపై ప్రముఖ నిర్మాత రిజ్వాన్ ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. రొమాంటిక్, క్రైమ్, రా అండ్ రస్టిక్ జోనర్‌లో తెరకెక్కిన ఈ చిత్రంపై బ్రేడ్ సర్కిల్స్‌లో ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి.

ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ఫస్ట్ షాక్ ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందనను సొంతం చేసుకుంది. సినిమాలోని బోల్డ్ కంటెంట్, రా అండ్ రస్టిక్ మేకింగ్ స్టైల్ యూత్‌ను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. సాధారణ ప్రేమ కథలకు భిన్నంగా, మనిషి జీవితంలో ఉండే అలవాట్లకు, అతను మనసారా కోరుకునే ప్రేమకు మధ్య జరిగే భావోద్వేగ సంఘర్షణే ఈ చిత్రానికి ప్రధాన హైలైట్ కానుంది. ఓ వ్యక్తి తన జీవితంలో అలవాటు చేసుకున్న పద్ధతులు అతని గమ్యభావితాన్ని ఎలా మార్చాయి? ఆ వ్యక్తి నిజమైన ప్రేమలో పడిన తర్వాత తన జీవితంలో ఎలాంటి పెనుమార్పులు వచ్చాయి? ఈ రెండు విభిన్నమైన ధోరణుల మధ్య నలిగిపోయే పాత్రల ప్రయాణం ఎలా సాగిందనే ఆసక్తికరమైన అంశాలతో ఈ సినిమాను అత్యంత సహజంగా తెరకెక్కించారు.

ఈ చిత్రంలో ఆశిష్ గాంధీ సరసన సేజల్ గుప్తా హీరోయిన్‌గా నటిస్తుండగా, సోనాల్ సింగ్, అజర్ ఖాన్ తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. మేకర్స్ తాజాగా విడుదల చేసిన రిలీజ్ డేట్ పోస్టర్ సినిమాపై క్యూరియాసిటీని మరింత పెంచేసింది. హీరో హీరోయిన్ల డిఫరెంట్ లుక్స్, పోస్టర్ డిజైన్ తీరు సినిమా నేపథ్యాన్ని కళ్లకు కట్టినట్లు చూపుతున్నాయి. ఈ చిత్రానికి టాలెంటెడ్ మ్యూజిక్ డైరెక్టర్ సాయి కార్తీక్ అందిస్తున్న బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ సినిమాకే ప్రధాన ఆకర్షణగా నిలవనుందని యూనిట్ వర్గాలు చెబుతున్నాయి. ఏకే ఆనంద్ సినిమాటోగ్రఫీ, మణికాంత్ ఎడిటింగ్ బాధ్యతలు అద్భుతంగా నిర్వర్తించారు.



సుబ్బలక్ష్మి బయోపిక్..

ఇప్పటికీ బాధపడుతున్నా: విద్యాబాలన్



ఎం.ఎస్.సుబ్బలక్ష్మి బయోపిక్‌లో నటించాలనే తన కల నెరవేరనందుకు ఎంతో బాధగా ఉందని నటి విద్యాబాలన్ అన్నారు. ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె ఈ విషయాన్ని ప్రస్తావించారు. "2014లో రాజీవ్ మేనన్‌తో కలిసి ఎం.ఎస్. సుబ్బలక్ష్మిపై సినిమా చేయాలని నిర్ణయించుకున్నాం. కానీ, ఆ సినిమాపై స్టే ఆర్డర్ ఉండటం వల్ల మేము ముందుకు వెళ్లలేకపోయాం. ఎం.ఎస్. సుబ్బలక్ష్మి పాత్రలో నటించడం నా కల. అది తీరనందుకు ఇప్పటికీ బాధపడుతున్నాను. ఆమె పాడిన 'సుప్రభాతం' తోనే మా ఇంట్లో రోజు ప్రారంభమవుతుంది. ఆమె జీవితం గురించి నాకు చాలా విషయాలు తెలుసు. రాజీవ్ స్క్రిప్ట్ కూడా అద్భుతంగా రాశారు. కానీ, ఆ గొప్ప ప్రాజెక్ట్‌ను రూపొందించలేకపోయాం" అని చెప్పారు.

ఇక తన కలను ఫొటోషూట్‌తో తీర్చుకున్నట్లు విద్యాబాలన్ తెలిపారు. "రెండేళ్ల క్రితం ఎం.ఎస్ సుబ్బలక్ష్మికి నివాళులర్పిస్తూ ఫొటోషూట్ చేశాం. అవి బాగా వైరల్ అయ్యాయి. ఆ తర్వాత నాకు చాలా అవకాశాలు కూడా వచ్చాయి" అని చెప్పారు. 'ఎం.ఎస్' పేరుతో రష్మిక ప్రధానపాత్రలో సుబ్బలక్ష్మి బయోపిక్ రూపొందుతోన్న విషయం తెలిసిందే. 'ఏ లెగసీ ఆన్ స్క్రీన్' అనేది ఉప శీర్షిక. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో రానున్న ఈ సినిమాకు అనిరుధ్ సంగీతం అందించనున్నారు.